

కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్ వద్ద టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న నందమూరి సుహాసిని

టీడీపీ సభ్యత్వం అందరికీ ఇవ్వండి

కూకట్‌పల్లి నియోజకవర్గ నేతలతో నందమూరి సుహాసిని

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) :ప్రతి ఒక్కరినీ తెలుగు దేశం పార్టీ కుటుంబంలో భాగస్వామ్యం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ టీడీపీ నేతలకు టీటీడీపీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్, బాలాజీనగర్ విజయదుర్గ టిఫిన్‌సెంటర్‌లలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కేంద్రాలను ఆమె బుధవారం పరిశీలించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న టీడీపీ సభ్యులుగా చేరేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని, ఓటర్ ఐడీలు తీసుకొని సభ్యత్వం ఇవ్వాలని స్థానిక నాయకులకు సూచించారు. అన్ని వర్గాల ప్రజలు టీడీపీ కుటుంబ సభ్యులుగా ఉండటానికి ఇష్టపడటం గర్వంగా ఉందన్నారు. పార్టీ సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి ప్రతి ఒక్కరికీ టీడీపీ సభ్యత్వం ఇచ్చే దిశగా నాయకులు కృషి చేయాలన్నారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి పార్టీ ఇచ్చే భరోసా, వారి కుటుంబ సభ్యుల అభ్యున్నతికోసం చేయాలనుకుంటున్న వివరాలు తెలియజేసి, ఆసక్తి ఉన్న వారిని గుర్తించి పార్టీ సభ్యత్వం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సత్తార్, హరి సురేష్‌బాబు, కొడాలి రవికుమార్, జాస్తి రమాదేవి, అయినంపూడి శివసత్యనారాయణ, కొర్రపాటి కిషోర్, బవిరిశెట్టి ఆనందరావు, చిరుమామిళ్ల ఉమా, సుబ్బారావు, కాకర్ల గోపీకృష్ణ, కొల్లూరి శ్రీనివాస్, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

బాల్ బ్యాడ్మింటన్ 25వ వార్షిక వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి రమ్య గ్రౌండ్ బాల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేశారు. గత 25 ఏళ్లుగా ఎందరో క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడటంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు మన గ్రౌండ్ ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులు గ్రౌండ్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి మోర్ల రామకృష్ణ, ఛైర్మన్ జేఎస్ నారాయణరావు, అడ్వైజర్ ఎం.రమణ, కోశాధికారి పీవీఎస్ వర్మ, సోమశేఖర్, పీఎన్‌బీ మూర్తి రావు, శామ్యూల్, ఎంఎ రమణ, రవీందర్‌రెడ్డి, ఎ.వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో బైక్‌లను చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైకులు

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న నిందితుడితో పాటు చోరీ వాహనాలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఫలక్‌నామా తీగలకుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ సమీర్ ఆలియాస్ షేక్ హషమ్(28) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. పదోతరగతి వరకు చదువుకున్న సమీర్ అఫ్జల్‌గంజ్‌లో పెట్రోల్‌బంక్‌లో పనిచేశాడు. తర్వాత ఏసీ మెకానిక్‌గా పనిచేసేవాడు. తాగుడుతో పాటు గంజాయికు బానిస అయ్యాడు. సంపాదన సరిపోకపోవడం, విలాసవంతమైన జీవితాన్ని గడపాలనే కోరికతో బైకులు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను విక్రయించడానికి పథకం వేసేవాడు. గాంధీ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, చార్మినార్ ఇలా నగరంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ స్థలాలపై దృష్టి సారించేవాడు. గాంధీ ఆస్పత్రిలో 4, ఉస్మానియా ఆస్పత్రిలో 4, ప్రభుత్వ యునానీ ఆస్పత్రిలో 1 మొత్తం తొమ్మిది ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం నిందితుడిని గాంధీ ఆస్పత్రి వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఐదు వాహనాలను, బైకులు కొనుగోలు చేసిన రిసీవర్ల నుంచి నాలుగు వాహనాల విడిభాగాలను మొత్తం నాలుగు లక్షల రూపాయల విలువ చేసే వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య పర్యవేక్షణలో ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ కేపీహెచ్‌బీ డివిజన్ కన్వీనర్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కేపీహెచ్‌బీ వరసిద్ధి వినాయక టెంపుల్ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను పురస్కరించుకొని చలికి వణికిపోతూ వీధులు, ఆలయాలు, బస్టాపుల్లో నిద్రిస్తున్న వారిని గుర్తించి దుప్పట్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి బసవోజు రేవతి, నాయకులు లక్ష్మీ, కల్యాణ్, అనూష, దుర్గాప్రసాద్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

'ఎన్'దుకు పట్టించుకోరూ..!



పరిపాలనా భవనం పేరులో రాలిపోతున్న 'ఎన్' అక్షరం

- జేఎన్‌టీయూ పరిపాలనా భవనం పేరులో రాలిపోతున్న అక్షరాలు
- గోడల్లో పెరుగుతున్న చెట్లు.. స్లాబ్‌ల నుంచి ఊడుతున్న పెచ్చులు
- సంబంధిత అధికారులకు పట్టని సమస్యలు



భవనం గోడల్లో మొలిచిన మొక్కలు



కిటికీ స్లాబ్‌ల నుంచి ఊడిపోతున్న పెచ్చులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిన్నమొన్నటి వరకు దిక్కూ, మొక్కూ లేనట్లుగా తయారైన జేఎన్‌టీయూకు కొత్త ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌గా బాలకిష్టారెడ్డి వచ్చాక కొంతమేర పరిస్థితులు మెరుగవుతున్నట్లు విద్యార్థులు, ఉద్యోగులు భావిస్తున్నారు. అయితే.. యూనివర్సిటీకి గుండె కాయ లాంటి పరిపాలనా భవనంలో.. లుకలుకలు మాత్రం ఎవరికీ పట్టడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలన భవనంపై ఉన్న పేరులో అక్షరాలు ఊడిపోయి వేలాడుతున్నా.. అతికించాలనే సోయి సంబంధిత విభాగం అధికారులకు ఉండడం లేదు. ఇదే భవనంపై గోడలకు చెట్లు మొలుస్తున్నా, స్లాబ్‌ల నుంచి పెచ్చులూడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక ఇదే భవనంలో ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న లిఫ్టు సంగతి సరేసరి. ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్ వాడే లిఫ్టు మినహా.. ఉద్యోగులు, అధికారుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్టుకు రెండేళ్లుగా మరమ్మతు చేయించలేని దుస్థితి. ఇక వాష్‌రూంలలో పైపులు లీకవుతూ.. గ్యాలన్ల కొద్దీ నీరు వృథాగా పోతున్నా సంబంధిత విభాగం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యూనివర్సిటీకి ఏడు నెలలుగా రెగ్యులర్ వైస్‌చాన్సలర్ లేకపోవడం, గతంలో ఇన్‌చార్జి వీసీగా ఉన్న ఐఏఎస్ అధికారి యూనివర్సిటీ బాగోగుల గురించి అంటీముట్టనట్లుగా వ్యవహరించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. కొత్త ఇన్‌చార్జి వీసీ అయినా.. పరిపాలన భవనంలో నెలకొన్న సమస్యల గురించి పట్టించుకోవాలని ఉద్యోగులు, అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సర్వే రిపోర్ట్ విడుదల



సర్వే నివేదికను విడుదల చేస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

పంజాగుట్ట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య అవినీతి అని, ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రధాన సలహాదారు లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్రతో కలిసి ఈ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతీ కార్యాలయంలో ఉద్యోగి కుర్చీ వెనుక నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బ్రోకర్లు ఉండకూడదని, ప్రతి ఫైలు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని ఫైళ్లను వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడా నగదు చెల్లింపులు లేకుండా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14,345 మందిని సర్వే చేశామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా జరుగుతోందని.. 76.7 శాతం మంది ఈ విషయం చెప్పారన్నారు. ఆ తర్వాత విద్యుత్తు శాఖ 59.7 శాతం, రిజిస్ట్రేషన్ శాఖ 55.4 శాతం, పోలీస్ శాఖ 52.3 శాతం, మున్సిపల్ శాఖ 49.4 శాతం, ఎక్సైజ్ శాఖ 47.8 శాతం, ట్రెజరీ శాఖ 46.4 శాతం, రవాణా శాఖ 42.1 శాతం మేర అవినీతి జరుగుతోందని.. అటవీ శాఖలో అతి తక్కువగా 28.2 శాతం అవినీతి ఉన్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.దేవేందర్, కె.రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బి.రాజేశ్, కె.ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్

నిత్యం ట్రాఫిక్ జామ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్రాకు వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. సాయంత్రం వేళల్లో కుత్బుల్లాపూర్ చౌరస్తాలో నాలుగు దిక్కుల నుంచి వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. భాగ్యలక్ష్మికాలనీ నుంచి పైప్‌లైన్ రోడ్డుకు వెళ్లే చౌరస్తాల్లో కూడా ఇదే పరిస్థితి. ప్రతిరోజూ ఈ రెండు ప్రాంతాల్లో అరగంటసేపు ట్రాఫిక్‌లో నిరీక్షించాలిసిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారికి ఇరు పక్కల తోపుడు బండ్ల వ్యాపారం, ఆటోలు పార్కింగ్ ఉండడంతో సమస్య జఠిలంగా మారుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

భెల్ టౌన్‌షిప్ ఆలయాల్లో పూజలు



అయప్పస్వామికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్న దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు

భెల్‌కాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోగల అన్ని దేవాలయాలు, ప్రార్ధనా మందిరాల్లో కార్యక్రమాల నిర్వహణకు భెల్ యాజమాన్యం నియమించిన ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కనకదుర్గాదేవి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలో తిరుప్పావై మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుండగా, అయప్పస్వామి ఆలయంలో మండల పూజలు జరుగుతున్నాయి. అయ్యప్పస్వామి ఆలయంలో గతనెల వైభవంగా ప్రారంభమైన మండల పూజలు ఆఖరి రోజు నిర్వహించే అయప్పస్వామి ఊరేగింపు కోసం పుష్పాలు, పట్టు వస్త్రాలను ఇతర ఆలయాల నుంచి అందజేయడం ఆనవాయితీగా వస్తుండడంతో బుధవారం ఈ వేడుకను నిర్వహించారు. కాలనీలో గల కనకదుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, మహిపాల్‌రెడ్డి, మహదేవ్, రాజేశ్వర్ తదితరులు కనకదుర్గాదేవి ఆలయం నుంచి అయప్పస్వామి దేవాలయానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అయప్పకు పట్టు వస్త్రాలను సమర్పించారు.

దార్శనికుడు వాజ్‌పేయి

ఘనంగా అటల్ జీ శత జయంతి వేడుకలు



కేక్ తినిపించుకుంటున్న నేతలు



హైదర్‌నగర్ శాతవాహనగర్ కాలనీలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు అరుణ్‌కుమార్, నవీన్‌గౌడ్

అల్లాపూర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం ఆయనకు పలువురు నివాళులర్పించారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ నేత నార్లపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురికి పండ్లను పంచిపెట్టారు. మేడ్చల్ జిల్లా అర్బన్ ఓబీసీ మోర్చా కార్యదర్శి గోనెల సుదర్శన్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బీజేపీ అధికార ప్రతినిధి అమ్రేష్ రాజు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్లపురం శ్రీనివాస్ మాట్లాడుతూ.. నవ భారత నిర్మాణానికి, భారత దేశ శక్తియుక్తులను ప్రపంచ దేశాలు గుర్తించేందుకు కృషి చేసిన దార్శనికుడు వాజపేయి అని, ఆయన శతజయంతిని ఈనాడు ఇలా జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, తుంగం శ్రీనివాస రావు, సత్యనారాయణ, దామోదర్, అల్లాపూర్ డివిజన్ బీజేపీ ప్ర ధాన కార్యదర్శి బొంతు హరికృష్ణ, అంజనేయులు, గంగాధర్, మోహన్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో..

హైదర్‌నగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సూర్యారావు, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రావు, సీతారామరాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో..

వాజ్‌పేయి జయంతిని ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హైదర్‌నగర్ హెచ్‌ఎంటీ శాతవాహననగర్‌లో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, రామరాజు, కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్‌యాదవ్, నరసింహచారి, నవీన్‌గౌడ్, అరుణ్‌కుమార్, సునీల్‌రెడ్డి, శేషయ్య, దుర్గ రాజేశ్వరి, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీలో..

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి శతజయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. అనంతరం మాధవరం కాంతారావు సౌజన్యంతో ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూర్యరావు, సూర్యప్రకాష్, మల్లేష్, సోమశేఖర్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, రాము, గోపీ, సత్యనారాయణ, శేఖర్, అనిల్ పాల్గొన్నారు.



పర్వత్‌నగర్ ఆరోగ్య కేంద్రంలో పండ్లను అందజేస్తున్న నార్లపురం శ్రీనివాస్



ఎల్లమ్మబండలోని వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కుమార్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, నాయకులు



రక్తదానం చేస్తున్న వారిని అభినందిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.23, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.25, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.17, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.33, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.43, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.25, కీర రూ.23, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.16, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35,

ఉల్లిగడ్డ రూ.35, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగకాయలు రూ.12-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100 పర్వల్ రూ.55, పల్లి కాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ఆలయంలో కొలువైన శివుడు

రేపటినుంచి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎల్‌రెడ్డినగర్ లో శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం 16వ వార్షికోత్సవం ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు గణపతి పూజ, పుణాహవచనం, రుత్విగ్వరణం, కలశ శంకుస్థాపన, అవాహిత దేవాతారాధన, గణపతి, నవగ్రహా, సుబ్రహ్మణ్యం, మృత్యుంజయ సహిత రుద్రహోమం, చండీహోమం, పూర్ణాహుతి, శివకల్యాణం వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



స్వచ్ఛ టాయిలెట్స్

నిరుపయోగంగా స్వచ్ఛ టాయిలెట్స్

గాజులరామారం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రధాన కూడళ్లు, బస్తీల మూలమలుపుల వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్స్ నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారాయి. గాజులరామారం డివిజన్‌లోని కైసర్ నగర్, దేవేందర్‌నగర్, మహాదేవపురం, మెట్కాన్‌గూడలో ఉన్న స్వచ్ టాయిలెట్స్ అధ్వానంగా మారాయి. టాయిలెట్స్ ఏర్పాటు చేసిన కొన్ని రోజుల తరువాత అధికారులు పట్టించుకోక పోవడంతో, వాటర్ ట్యాంక్‌లు, కుండీలు దొంగలు ఎత్తుకెళ్లారు. వాష్ బేషిన్‌లు పగలగొట్టారు. అధికారుల నిఘా లోపించడంతో టాయిలెట్స్ నిరుపయోగంగా మారాయని పలువురు ఆరోపిస్తున్నారు.



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో బైక్‌లను చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న నిందితుడితో పాటు చోరీ వాహనాలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఫలక్‌నామా తీగలకుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ సమీర్ అలియాస్ షేక్ హషమ్(28) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. పదోతరగతి వరకు చదువుకున్న సమీర్ అఫ్జల్‌గంజ్‌లో పెట్రోల్‌బంక్‌లో పనిచేశాడు. తర్వాత ఏసీ మెకానిక్‌గా పనిచేసేవాడు. తాగుడుతో పాటు గంజాయికు బానిస అయ్యాడు. సంపాదన సరిపోకపోవడం, విలాసవంతమైన జీవితాన్ని గడపాలనే కోరికతో బైకులు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను విక్రయించడానికి పథకం వేసేవాడు. గాంధీ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, చార్మినార్ ఇలా నగరంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ స్థలాలపై దృష్టి సారించేవాడు. గాంధీ ఆస్పత్రిలో 4, ఉస్మానియా ఆస్పత్రిలో 4, ప్రభుత్వ యునానీ ఆస్పత్రిలో 1 మొత్తం తొమ్మిది ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం నిందితుడిని గాంధీ ఆస్పత్రి వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఐదు వాహనాలను, బైకులు కొనుగోలు చేసిన రిసీవర్ల నుంచి నాలుగు వాహనాల విడిభాగాలను మొత్తం నాలుగు లక్షల రూపాయల విలువ చేసే వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య పర్యవేక్షణలో ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి

బర్కత్‌పుర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏపీ సత్యసాయి జిల్లా కదిరి మండలం చిగుమానూరు గ్రామానికి చెందిన బాల్ నాయక్ భార్య సాలె బాయి(49) నగరానికి వచ్చే కాచిగూడ పరిసర ప్రాంతాలలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నది బర్కత్ పుర చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాలె బాయిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రకుమార్ తెలిపారు. పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు కాచిగూడ రైల్వే పిఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం ఉందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో 55 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి బుధవారం రాత్రి పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

● రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

రాంనగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగాన్ని సవరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో రాష్ట్ర బీసీ లెక్చరర్స్ సంఘం సమావేశం అసోసియేషన్ అధ్యక్షుడు కె సుదర్శన్, విఠల్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీలకు ఎస్సీ, ఎస్టీల మాదిరిగా అట్రాసిటి ప్రొటెక్షన్ కల్పించాలని అన్నారు. బీసీ ఉద్యోగ ఖాళీలను అన్ని శాఖల్లో భర్తీ చేయాలని అన్నారు. బీసీ విద్యార్థుల సంక్షేమం, ఉన్నత చదవులకు ప్రోత్సాహకాలు కల్పించాలని అన్నారు. బీసీ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్, మామిడి విఠల్, కోశాధికారి గుడిగె కొండయ్య, పరశురాం, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు స్రవంతి, వెంకట్ రాములు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ 25వ వార్షిక వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి రమ్య గ్రౌండ్ బాల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేశారు. గత 25 ఏళ్లుగా ఎందరో క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడటంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు మన గ్రౌండ్ ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులు గ్రౌండ్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి మొర్ల రామకృష్ణ, ఛైర్మన్ జేఎస్ నారాయణరావు, అడ్వైజర్ ఎం.రమణ, కోశాధికారి పీవీఎస్ వర్మ, సోమశేఖర్, పీఎస్‌బీ మూర్తి రావు, శామ్యూల్, ఎంఏ రమణ, రవీందర్‌రెడ్డి, ఎ.వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి ఆదర్శనగర్‌లోని చర్చిలో క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



నల్లగండ్లలోని పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

● శేరిలింగంపల్లిలోని చర్చిల్లో సందడి ● ప్రత్యేక ప్రార్థనలతో ఆధ్యాత్మిక శోభ



మియాపూర్‌లోని కల్వరీటెంపుల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



క్రిస్మస్ సందేశం ఇస్తున్న బ్రదర్ డాక్టర్ సతీష్‌కుమార్



మియాపూర్ బీకేఎన్‌క్లేవ్‌లోని చర్చిలో క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి జోన్‌బృందం, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఎక్కడ చూసినా క్రిస్మస్ సందడి కనిపించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మియాపూర్, మదీనగూడ, చందానగర్, లింగంపల్లి, భెల్‌కాలనీ, రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట ప్రాంతాల్లోని చర్చిలు భక్తులతో కళకళలాడాయి. పాస్టర్లు క్రీస్తు జననం, ఆయన బోధనల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



రాయదుర్గంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

'కల్వరీ'కి అధిక సంఖ్యలో భక్తులు..

ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన మియాపూర్‌లోని కల్వరీ టెంపుల్‌కు లక్షల సంఖ్యలో భక్తులు తెల్లవారుజామున 4గంటల నుంచే తరలివచ్చారు. దీంతో పోలీసులు బందోబస్తుతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలు, స్టార్స్, క్రిస్మస్ ట్రీలతో అలంకరించారు. బ్రదర్ డాక్టర్ సతీష్‌కుమార్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ప్రార్థనల్లో వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 4 లక్షల మంది భక్తులు హాజరైనట్లు అంచనా.

ఎమ్మెల్యే గాంధీ నివాసంలో..

హైదర్‌నగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నియోజవర్గంలోని క్రైస్తవులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. వివేకానందనగర్‌లోని తన నివాసంలో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, క్రైస్తవులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.



కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

బీహెచ్‌ఈఎల్‌లో..

భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ, ఎల్‌ఐజీకాలనీ, విద్యుత్ నగర్ తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి భారతీనగర్ డివిజన్ పరిధిలోని పలు చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. భెల్ టౌన్‌షిప్‌లోని యునైటెడ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎంఐజీకాలనీలోని అల్ఫాంజా చర్చి, ఏసు శిబిరంలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.

రాయదుర్గంలో..

రాయదుర్గం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాయదుర్గంలోని హోరేబు మినిస్ట్రీస్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జాన్సన్, రామకృష్ణ, హరీష్, శ్రీనివాస్, సంతోష్, సుధీర్, దారుగుపల్లి నరేష్, పాస్టర్లు సందీప్, రమేష్ పాల్గొన్నారు.

భెల్ టౌన్‌షిప్ ఆలయాల్లో ఘన పూజలు

భెల్‌కాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోగల అన్ని దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో కార్యక్రమాల నిర్వహణకు భెల్ యాజమాన్యం నియమించిన ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కనకదుర్గాదేవి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో తిరుప్పావై మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుండగా, అయప్పస్వామి ఆలయంలో మండల పూజలు జరుగుతున్నాయి. అయ్యప్పస్వామి ఆలయంలో గతనెల వైభవంగా ప్రారంభమైన మండల పూజలు ఆఖరి రోజు నిర్వహించే అయప్పస్వామి ఊరేగింపు కోసం పుష్పాలు, పట్టు వస్త్రాలను ఇతర ఆలయాల నుంచి అందజేయడం ఆనవాయితీగా వస్తుండడంతో బుధవారం ఈ వేడుకను నిర్వహించారు. కాలనీలోగల కనకదుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రావు, మహిపాల్ రెడ్డి, మహదేవ్, రాజేశ్వర్ తదితరులు కనకదుర్గాదేవి ఆలయం నుంచి అయప్పస్వామి దేవాలయానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అయప్పకు పట్టు వస్త్రాలను సమర్పించారు.



అయప్పస్వామికి పట్టువస్త్రాలను సమర్పిస్తున్న దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు



సభ్యత్వ నమోదు చేయిస్తున్న నందమూరి సుహాసిని, పార్టీ నాయకులు

నిజాంపేట్‌రోడ్డులో టీడీపీ సభ్యత్వ నమోదు

హైదర్‌నగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్‌రోడ్డులోని కొడాలి రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ నాయకులు నందమూరి సుహాసిని, నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పార్టీ సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజన, సదామహేష్, అశోక్‌యాదవ్, సరస్వతి, ఆంజనేయులు, రాము, అశోక్, శేషయ్య, వెంకట్రామ్, నాగార్జున, రమేష్, నాగేశ్వర రావు, శ్రీనివాస్, వినయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై మహిళ దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బందిపై ఓ మహిళ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దాడి చేసి ఆసుపత్రిలోని వస్తువులను పగులగొట్టింది. చెన్నైకి చెందిన డాక్టర్ హర్షవర్ధిని జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ వీవీఆర్ పాయ్ స్కిన్ క్లినిక్‌లో ఆపరేషన్ హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 23 తస్వీర్ తబసమ్ అనే విద్యార్థిని స్కిన్ పీలింగ్ చేయాలని కోరింది. వైద్య సిబ్బంది తల్లిని తీసుకువచ్చి మాట్లాడుకోవాలని సూచించారు. మరుసటి రోజు తబసమ్ మరోసారి వచ్చింది. వైద్య సిబ్బంది మాట్లాడే లోపు తబసమ్ తల్లి పర్వీన్ బేగం ఆస్పత్రిలోని వస్తువులను, అద్దాలను పగులగొట్టింది. వైద్య సిబ్బందిపై చేయిచేసుకుంది. హర్షవర్ధిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

అల్వాల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మచ్చబొల్లారం దిన్నిబస్తీ ప్రాంతానికి చెందిన సీహెచ్.రవి.(56) రోడ్లపై ప్లాస్టిక్ కవర్లు, ఇనుప సామాను, బీరు, ప్లాస్టిక్ బాటిల్స్‌ను సేకరించి విక్రయించి జీవిస్తున్నాడు. బుధవారం ఉదయం మచ్చబొల్లారం తోటపెంటారెడ్డి గార్డెన్ సమీపంలోని చర్చి వద్ద 11 కేవీ ఎర్తింగ్ కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ వద్ద విద్యుదాఘాతానికి గురై అక్కడే మృతిచెందాడు. ఇండక్షన్‌పై ఐరన్ ప్లేట్‌ను తొలగించే ప్రయత్నంలో ఇలా జరిగి ఉండవచ్చని విద్యుత్‌శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఎల్లమ్మబండలో వాజ్‌పేయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుమార్‌యాదవ్, నరేందర్‌రెడ్డి తదితరులు



హైదర్‌నగర్ శాతవాహనగర్ కాలనీలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు అరుణ్‌కుమార్, నవీన్‌గౌడ్ తదితరులు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి

హైదర్‌నగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి జయంతి కార్యక్రమాన్ని ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదర్‌నగర్ హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లోనూ బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులులర్పించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, రామరాజు, కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్‌యాదవ్, నరసింహాచారి, నవీన్‌గౌడ్, అరుణ్‌కుమార్, సునీల్‌రెడ్డి, శేషయ్య, దుర్గ, రాజేశ్వరి, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్'దుకు పట్టించుకోరు..?

● జేఎన్‌టీయూ పరిపాలనా భవనం పేరులో రాలిపోతున్న అక్షరాలు
● గోడల్లో పెరుగుతున్న చెట్లు.. స్లాబ్‌ల నుంచి ఊడుతున్న పెచ్చులు
● అధికారులకు పట్టని సమస్యలు



భవనం గోడల్లో మొలిచిన మొక్కలు



పరిపాలనా భవనం పేరులో రాలిపోతున్న 'ఎన్' అక్షరం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిన్నమొన్నటి వరకు దిక్కూ, మొక్కూ లేనట్లుగా తయారైన జేఎన్‌టీయూకు కొత్త ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా బాలకిష్టారెడ్డి వచ్చాక కొంతమేర పరిస్థితులు మెరుగవుతున్నట్లు విద్యార్థులు, ఉద్యోగులు భావిస్తున్నారు. అయితే.. యూనివర్సిటీకి గుండెకాయలాంటి పరిపాలనా భవనంలో.. లుకలుకలు మాత్రం ఎవరికీ పట్టడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలన భవనంపై ఉన్న పేరులో అక్షరాలు ఊడిపోయి వేలాడుతున్నా.. అతికించాలనే సోయి సంబంధిత విభాగం అధికారులకు ఉండడం లేదు. ఇదే భవనంపై గోడలకు చెట్లు మొలుస్తున్నా, స్లాబ్‌ల నుంచి పెచ్చులూడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక ఇదే భవనంలో ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న లిఫ్టు సంగతి సరేసరి. ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్ వాడే లిఫ్టు మినహా.. ఉద్యోగులు, అధికారుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్టుకు రెండేళ్లుగా మరమ్మతు చేయించలేని దుస్థితి. ఇక వాష్‌రూంలలో పైపులు లీకవుతూ.. గ్యాలన్ల కొద్దీ నీరు వృథాగా పోతున్నా సంబంధిత విభాగం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యూనివర్సిటీకి ఏడు నెలలుగా రెగ్యులర్ వైస్‌చాన్సలర్ లేకపోవడం, గతంలో ఇన్‌చార్జి వీసీగా ఉన్న ఐఏఎస్ అధికారి యూనివర్సిటీ బాగోగుల గురించి అంటీముట్టనట్లుగా వ్యవహరించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. కొత్త ఇన్‌చార్జి వీసీ అయినా.. పరిపాలన భవనంలో నెలకొన్న సమస్యల గురించి పట్టించుకోవాలని ఉద్యోగులు, అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

● సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ
● యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సర్వే రిపోర్ట్ విడుదల



సర్వే నివేదికను విడుదల చేస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తదితరులు

పంజాగుట్ట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య అవినీతి అని, ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రధాన సలహాదారు లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్రతో కలిసి ఈ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతీ కార్యాలయంలో ఉద్యోగి కుర్చీ వెనుక నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బ్రోకర్లు ఉండకూడదని, ప్రతి ఫైలు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని ఫైళ్లను వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడా నగదు చెల్లింపులు లేకుండా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14,345 మందిని సర్వే చేశామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా జరుగుతోందని, 76.7 శాతం మంది ఈ విషయం చెప్పారన్నారు. ఆ తర్వాత విద్యుత్తు శాఖ 59.7 శాతం, రిజిస్ట్రేషన్ శాఖ 55.4 శాతం, పోలీస్ శాఖ 52.3 శాతం, మున్సిపల్ శాఖ 49.4 శాతం, ఎక్సైజ్ శాఖ 47.8 శాతం, ట్రెజరీ శాఖ 46.4 శాతం, రవాణా శాఖ 42.1 శాతం మేర అవినీతి జరుగుతోందని.. అటవీ శాఖలో అతి తక్కువగా 28.2 శాతం అవినీతి ఉన్నట్లు తేలిందని రాజేంద్ర వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.దేవేందర్, కె.రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బి.రాజేశ్, కె.ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ చౌరస్తాలో నిలిచి పోయిన ట్రాఫిక్

కుత్బుల్లాపూర్‌లో నిత్యం ట్రాఫిక్ జామ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్రాకు వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. సాయంత్రం వేళల్లో కుత్బుల్లాపూర్ చౌరస్తాలో నాలుగు దిక్కుల నుంచి వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. భాగ్యలక్ష్మికాలనీ నుంచి పైప్‌లైన్ రోడ్డుకు వెళ్లే చౌరస్తాల్లో కూడా ఇదే పరిస్థితి. ప్రతిరోజూ ఈ రెండు ప్రాంతాల్లో అరగంట సేపు ట్రాఫిక్‌లో నిరీక్షించాలిసిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారికి ఇరు పక్కల తోపుడు బండ్ల వ్యాపారం, ఆటోలు పార్కింగ్ ఉండడంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోంది. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి, ప్రయాణికులకు, స్థానికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలువురు అధికారులను కోరుతున్నారు.



భాగ్యలక్ష్మి కాలనీ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్

ప్రభుత్వ ఆస్పత్రిలో బైక్‌లను చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైకులు

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న నిందితుడితో పాటు చోరీ వాహనాలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఫలక్‌నామా తీగలకుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ సమీర్ అలియాస్ షేక్ హసమ్(28) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. పదోతరగతి వరకు చదువుకున్న సమీర్ అఫ్జల్‌గంజ్‌లో పెట్రోల్‌బంక్‌లో పనిచేశాడు. తర్వాత ఏసీ మెకానిక్‌గా పనిచేసేవాడు. తాగుడుతో పాటు గంజాయికు బానిస అయ్యాడు. సంపాదన సరిపోకపోవడం, విలాసవంతమైన జీవితాన్ని గడపాలనే కోరికతో బైకులు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను విక్రయించడానికి పథకం వేసేవాడు. గాంధీ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, చార్మినార్ ఇలా నగరంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ స్థలాలపై దృష్టి సారించేవాడు. గాంధీ ఆస్పత్రిలో 4, ఉస్మానియా ఆస్పత్రిలో 4, ప్రభుత్వ యునానీ ఆస్పత్రిలో 1 మొత్తం తొమ్మిది ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం నిందితుడిని గాంధీ ఆస్పత్రి వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఐదు వాహనాలను, బైకులు కొనుగోలు చేసిన రిసీవర్ల నుంచి నాలుగు వాహనాల విడిభాగాలను మొత్తం నాలుగు లక్షల రూపాయల విలువ చేసే వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య పర్యవేక్షణలో ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

బర్కత్‌పుర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏపీ సత్యసాయి జిల్లా కదిరి మండలం చిగుమానూరు గ్రామానికి చెందిన బాల్ నాయక్ భార్య సాలె బాయి(49) నగరానికి వచ్చి కాచిగూడ పరిసర ప్రాంతాలలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నది బర్కత్ పుర చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాలె బాయిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రకుమార్ తెలిపారు. పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం ఉందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో 55 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి బుధవారం రాత్రి పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎల్లప్ప తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మరొకరు..

అల్వాల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయించే మచ్చబొల్లారం దిన్నిబస్తీకి చెందిన సీహెచ్.రవి(56) బుధవారం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. మచ్చబొల్లారం తోటపెంటారెడ్డి గార్డెన్ సమీపంలోని చర్చి వద్ద ఎర్తింగ్ కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్‌పై ఐరన్ ప్లేట్‌ను తొలగించే ప్రయత్నంలో ఇలా జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ సభ్యత్వం అందరికీ ఇవ్వండి

కూకట్‌పల్లి నియోజకవర్గ నేతలతో నందమూరి సుహాసిని

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరినీ తెలుగు దేశం పార్టీ కుటుంబంలో భాగస్వామ్యం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ టీడీపీ నేతలకు టీటీడీపీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్, బాలాజీనగర్ విజయదుర్గ టిఫిన్‌సెంటర్‌లలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కేంద్రాలను ఆమె బుధవారం పరిశీలించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న టీడీపీ సభ్యులుగా చేరేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారని, ఓటర్ ఐడీలు తీసుకొని సభ్యత్వం ఇవ్వాలని స్థానిక నాయకులకు సూచించారు. అన్ని వర్గాల ప్రజలు టీడీపీ కుటుంబ సభ్యులుగా ఉండటానికి ఇష్టపడటం గర్వంగా ఉందన్నారు. పార్టీ సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి ప్రతి ఒక్కరికీ టీడీపీ సభ్యత్వం ఇచ్చే దిశగా నాయకులు కృషి చేయాలన్నారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి పార్టీ ఇచ్చే భరోసా, వారి కుటుంబ సభ్యుల అభ్యున్నతికోసం చేయాలనుకుంటున్న వివరాలు తెలియజేసి, ఆసక్తి ఉన్న వారిని గుర్తించి పార్టీ సభ్యత్వం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సత్తార్, హరి సురేష్‌బాబు, కొడాలి రవికుమార్, జాస్తి రమాదేవి, అయినంపూడి శివసత్యనారాయణ, కొర్రపాటి కిషోర్, బవిరిశెట్టి ఆనందరావు, చిరుమామిళ్ల ఉమా, సుబ్బారావు, కాకర్ల గోపీకృష్ణ, కొల్లూరి శ్రీనివాస్, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



క్యాండిల్ వెలిగిస్తున్న ఫాదర్



క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపేలా..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం, జీడిమెట్ల, గాజులరామారం, ఐడీపీఎల్ తదితర ప్రాంతాల్లో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రార్థనల్లో క్రైస్తవులు జీసెస్‌పై భక్తి గీతాలు ఆలపించారు. ఆయా పరిధిల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రజా ప్రతి నిధులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



విద్యుత్ కాంతులలో జగద్గిరిగుట్టలోని నిత్య సహాయమాత చర్చి



కొంపల్లిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్



సూరారం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నిరుపయోగంగా ఉన్న స్వచ్ఛ టాయిలెట్స్

నిర్వహణలోపం.. నిరుపయోగంగా స్వచ్ఛ టాయిలెట్స్

గాజులరామారం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రధాన కూడళ్లు, బస్తీల మూలమలుపుల వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్స్ నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారాయి. గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్, దేవేందర్ నగర్, మహాదేవపురం, మెట్కాన్‌గూడలో ఉన్న స్వచ్ టాయిలెట్స్ అధ్వానంగా మారాయి. టాయిలెట్స్ ఏర్పాటు చేసిన తరువాత కొన్ని రోజుల తరువాత అధికారులు వాటిని పట్టించుకోక పోవడంతో, వాటర్ ట్యాంక్‌లు, లోపల ఉన్న కుండీలు దొంగలు ఎత్తుకెళ్లారు. వాష్ బేషిన్‌లు పగలగొట్టి అధ్వనంగా తయారు చేశారు. అధికారుల నిఘా లోపించడంతో వల్ల ప్రజలకు ఉపయోగపడవలసిన టాయిలెట్స్ నిరుపయోగంగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

బాల్ బ్యాడ్మింటన్ 25వ వార్షిక వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి రమ్యగ్రౌండ్ బాల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేశారు. గత 25 ఏళ్లుగా ఎందరో క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడటంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు మన గ్రౌండ్ ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో పాటు జీహెచ్ఎంసీ అధికారులు గ్రౌండ్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి మోర్ల రామకృష్ణ, చైర్మన్ జేఎస్ నారాయణరావు, అడ్వైజర్ ఎం.రమణ, కోశాధికారి పీవీఎస్ వర్మ, సోమశేఖర్, పీఎన్‌బీ మూర్తి రావు, శామ్యూల్, ఎంఏ రమణ, రవీందర్‌రెడ్డి, ఎ.వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సర్వే రిపోర్ట్ విడుదల

పంజాగుట్ట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య అవినీతి అని, ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రధాన సలహాదారు లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్రతో కలిసి ఈ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతీ కార్యాలయంలో ఉద్యోగి కుర్చీ వెనుక నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బ్రోకర్లు ఉండకూడదని, ప్రతి ఫైలు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని ఫైళ్లను వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడా నగదు చెల్లింపులు లేకుండా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14,345 మందిని సర్వే చేశామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా జరుగుతోందని.. 76.7% మంది ఈ విషయం చెప్పారన్నారు. ఆ తర్వాత విద్యుత్తు శాఖ 59.7%, రిజిస్ట్రేషన్ శాఖ 55.4%, పోలీస్ శాఖ 52.3%, మున్సిపల్ శాఖ 49.4%, ఎక్సైజ్ శాఖ 47.8%, ట్రెజరీ శాఖ 46.4%, రవాణా శాఖ 42.1% మేర అవినీతి జరుగుతోందని.. అటవీ శాఖలో అతి తక్కువగా 28.2% అవినీతి ఉన్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.దేవేందర్, కె.రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బి.రాజేశ్, కె.ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే నివేదికను విడుదల చేస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయిన పార్కు

పార్కును అభివృద్ధి చేయరూ..

- చెత్త, పిచ్చి మొక్కలతో అధ్వానంగా..
- ఇబ్బంది పడుతున్న స్థానికులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి రుక్మిణీ ఎస్టేట్‌కు వెళ్లే దారి పక్కనే ఉన్న పార్కు స్థలం అధ్వానంగా తయారైంది. పార్కు స్థలంలో చెత్త వేయడం, పిచ్చి మొక్కలు మొలవడంతో ఈగలు, దోమలు వ్యాప్తిచెంది, చుట్టు పక్కల నివసిస్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పిచ్చి మొక్కలు, చెత్త, చెదారం తొలగించి పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



స్కూల్లో స్వచ్ఛ భారత్‌చేస్తున్న ఎస్.మల్లారెడ్డి



అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తున్న భరత సింహారెడ్డి, తదితరులు

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

బీజేపీ కార్యాలయాల్లో నివాళులు అర్పించిన నాయకులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ జిల్లా బీజేపీ ఇన్‌చార్జి అధ్యక్షుడు ఎస్. మల్లారెడ్డి అన్నారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గురుమూర్తినగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.దివాకర్, డివిజన్ అధ్యక్షులు వేణుతో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్ర పటానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం విమాన పురి కాలనీలోని కార్తీకేయ ఓల్డ్ ఏజ్ హోంలోని వృద్ధులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు.



జయంతి వేడుకల్లో పాల్గొన్న శేఖర్‌యాదవ్

కొంపల్లిలో



కొంపల్లిలో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా కొంపల్లి బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్య క్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీ రాజు, పట్టణ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి సతీష్ సాగర్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో..

జీడిమెట్ల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వాజ్‌పేయ్ దేశానికి చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ జేకె.శేఖర్‌యాదవ్ అన్నారు. జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్టాప్ ఎలో డివిజన్ అధ్యక్షుడు పున్నారెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధులు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, సిద్దిరామిరెడ్డి, పరశురాం, రాజేందర్ రెడ్డి, రాజుయాదవ్, శ్రీహరి, నాగరాజుయాదవ్, బి.శ్రీనివాస్, లత, గౌతమి పాల్గొన్నారు.



ఆలయంలో కొలువైన శివుడు

రేపటి నుంచి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎల్‌రెడ్డినగర్ లో శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం 16వ వార్షికోత్సవం ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు గణపతి పూజ, పుణాహవచనం, రుత్విగ్వరణం, కలశ శంకుస్థాపన, అవాహిత దేవాతారాధన, గణపతి, నవగ్రహ, సుబ్రహ్మణ్యం, మృత్యుంజయ సహిత రుద్రహోమం, చండీహోమం, పూర్ణాహుతి, శివకల్యాణం వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.